కేన్సర్ రోగికి ఆర్థికసాయం



బాధితుడికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

మౌలాలి : వినాయక్‌నగర్ డివిజన్‌కు చెందిన మారోజు సోమరాజు లీవర్ కేన్సర్‌తో బాధపడుతున్నాడు. సమాచారం అందుకున్న విస్సు ట్రస్ట్ చైర్మన్ బంగారు తాతారావు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.41 వేల చెక్కును ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం బాధితుడికి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదలకు ఆర్థికసాయం అందించిన విస్సు ట్రస్ట్ ప్రతినిధులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం ప్రతినిధులు బంగారు మల్లేష్‌చారి, రమేష్‌చారి, శ్రవణ్‌కుమార్, సుకుమార్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురామ్‌రెడ్డి, గోపాల్, మల్లేష్ తదితరులున్నారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

మల్కాజిగిరి: రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ ఇంజినీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. శుక్రవారం షిరిడీనగర్‌లో రూ. 30 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని ప్రతికాలనీ, యూజీడీ, తాగునీటి పైపులైన్ పనులు పూర్తయిన తర్వాత సీసీరోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, వీఐ రజనీకాంత్, బాబు, సత్యనారాయణ, రంజిత్, మురళి పాల్గొన్నారు.

నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయాం



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత

ఉప్పల్: నిబద్ధత గల నాయకుడిని కోల్పోయామని పలువురు ప్రముఖులు, కాలనీ అసోసియేషన్ల ప్రతినిధులు అన్నారు. శుక్రవారం చిలుకానగర్ డివిజన్‌లోని ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీహాల్‌లో మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు హాజరై నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆయన చూపిన సన్మార్గంలో నడుస్తామని హామీ ఇచ్చారు.

సార్వత్రిక సమ్మె వాయిదా



చంద్రశేఖర్

కాప్రా: ఈనెల 20న జరగాల్సిన కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె జులై 9కి వాయిదా వేసినట్లు సీఐటీయూ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం ఈసీఐఎల్‌లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ సమ్మెను వాయిదా వేయాలని కేంద్ర కార్మిక సంఘాల నేతలు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా శ్రామికుల ఐక్యతను ప్రతిబింబించేలా జులై 9న సార్వత్రిక సమ్మెను నిర్వహించనున్నట్లు చెప్పారు. దేశంలో నెలకొన్న సంక్షోభ సమయంలో కూడా కేంద్రప్రభుత్వం కార్మిక కోడ్ అమలును బలవంతంగా కొనసాగిస్తున్న తీరు ఆందోళన కలిగించేలా ఉందన్నారు. ఇది కార్మికులు, రైతులు, సాధారణ ప్రజల హక్కులకు వ్యతిరేకంగా ఉందని పేర్కొన్నారు. వచ్చే నెలలో జరగబోయే సమ్మెను విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. సమ్మె ఉద్దేశం, లక్ష్యాలపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు ప్రచార కార్యక్రమాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని కార్మిక సంఘాల నేతలకు సూచించారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

బోడుప్పల్: మల్లికార్జుననగర్ కాలనీలో రూ.30 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులకు శుక్రవారం 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్యయాదవ్ శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో మౌలిక వసతులైన తాగునీరు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్య పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు.

డెంగీ వ్యాధిని నిర్మూలిద్దాం..



డెంగీ వ్యాధిపై అవగాహన ర్యాలీ

అల్వాల్: డెంగీ వ్యాధి నివారణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమాగౌరీ అన్నారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దోమ కాటు వల్ల వచ్చే వ్యాధుల గురించి అవగాహన అవసరమని, డెంగీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ వై. శ్రీదేవి, అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్వేత, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కౌశిక్ , మల్కాజిగిరి జీహెచ్ఎంసీ సీనియర్ ఎంటమాలజీ అధికారి వెంకటేశ్వర్, డివిజన్ సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు , కీసర డివిజన్ సబ్ యూనిట్ అధికారి వినోద్‌కుమార్, జిల్లా కళాజాత బృందం, హెల్త్ సూపర్‌వైజర్లు, గౌంగడయ్య, అరుణ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో..

జీహెచ్ఎంసీ ఎంటమాలజీ అల్వాల్ సర్కిల్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం మచ్చ బొల్లారం, అల్వాల్ డివిజన్‌లలో డెంగీ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంటమాలజీ విభాగం సిబ్బందితో పాటు కార్పొరేటర్లు రాజ్ జితేంద్రనాథ్, చింతల శాంతిశ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అప్రమత్తత అవసరం..

మౌలాలి : డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం మౌలాలి డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డెంగీ నివారణకు పాటించాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతాశేఖర్‌యాదవ్, డాక్టర్ రితిక, ఎంటమాలజీ ఏఈ వనజ, సిబ్బంది నజీరుద్దీన్, షౌకత్, అలీ తదితరులున్నారు.

డెంగీపై అవగాహన ర్యాలీ

కాప్రా: డెంగీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి డెంగీని తరిమికొట్టాలని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. కాప్రా సర్కిల్ కార్యాలయం నుంచి కమలానగర్ మీదుగా ఈసీఐఎల్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. దోమ జీవిత చక్రం గురించి అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ రమేష్ వివరించారు. శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్, ఎంటమాలజీ సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పల్: ఉప్పల్ సర్కిల్ ఎంటమాలజీ ఆధ్వర్యంలో డెంగీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీదేవి



ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో ర్యాలీని ప్రారంభిస్తున్న డీసీ ఆంజనేయులు



అల్వాల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

విద్యార్థులు భవిష్యత్తులో దేశానికే సేవలందించాలి



విద్యార్థుల విజయోత్సవాల్లో పాల్గొన్న అడిషనల్ డీసీపీ వెంకటరమణ

కాప్రా: విద్యార్థులంతా ఉత్తమ విద్యను అభ్యసించి విదేశాలకు వెళ్లకుండా మన దేశానికే సేవలందించాలని రాచకొండ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్.వెంకటరమణ అన్నారు. తమ అనుభవం, నైపుణ్యం, ప్రతిభను అంతా దేశం కోసం ఉపయోగించి అభివృద్ధిలో భాగస్వాములై ప్రపంచంలో భారత్‌ను మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేయాలని సూచించారు. ఇటీవల విడుదలైన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణులైన విజయస్కూల్ విద్యార్థులు శుక్రవారం విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డీసీపీ వెంకటరమణ హాజరై విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. స్కూల్ కరస్పాండెంట్ రాజేశ్వర్, డైరెక్టర్ వీణ, ప్రిన్సిపాల్స్ వెంగబాబు, పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

19 నుంచి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

కాప్రా: ఈనెల 19 నుంచి కాప్రాలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటలకు స్వామివారి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు తెలిపారు. అనంతరం ఈనెల 22న హనుమాన్ జయంతి సందర్భంగా చెన్నకేశవస్వామి ఆలయంలోని శ్రీజయ మంగళ పంచముఖ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కురుమ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ

ఉప్పల్: ఉప్పల్ బీరప్పస్వామి ఆలయంలో కురుమ సంఘం భవనానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర కురుమ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్, ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఎలాంటి సమస్యనైనా ఐక్యతతో సాధించుకోవాలని, ఏడాదిలోగా భవన నిర్మాణం పూర్తి కావాలని ఆకాంక్షించారు. క్యామ మల్లేష్, గొరిగే రమేష్, మల్లేష్, జన్ని రఘు, ఉప్పల్ కరుమ సంఘం అధ్యక్షుడు చిందం వెంకటేష్, బర్ల కృష్ణ, ఐలయ్య, మంజుల పాల్గొన్నారు.

ముంపు సమస్యలు తీరేనా !

వర్షం పడిన ప్రతిసారి జలమయమవుతున్న మిర్జాలగూడ పరిసర ప్రాంతాలు



మిర్జాలగూడలో వర్షానికి రహదారిపై నిలిచిన వరదనీరు

గౌతంనగర్: డివిజన్ పరిధిలో వర్షం పడిన ప్రతిసారి పలు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. మిర్జాలగూడ, వెంకటాద్రినగర్, రాజానగర్, రాజశ్రీనివాస్‌నగర్, చిన్మయిమార్గ్ తదితర ప్రాంతాల్లో వర్షం పడిన ప్రతిసారి రోడ్లపై మోకాళ్లలోతు నీరుచేరి ఇబ్బందులకు గురవుతున్నామని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి సమస్య ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడితే చాలు కంటిమీద కునుకు లేకుండా జాగారాలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ప్రధానంగా రోడ్డు ఆక్రమణల వల్లే సమస్య ఉత్పన్నమవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ముంపు సమస్య నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

సాంకేతికతను పెంపొందించుకుని బోధన చేపట్టాలి

మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

మల్లాపూర్: ఉపాధ్యాయులు సాంకేతికతకు అనుగుణంగా సామర్థ్యాలను పెంపొందించుకుని విద్యను బోధించాలని మేడ్చల్, మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్ అన్నారు. నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా టెక్నాలజీ యుగంలో విద్యాభోధన సామర్థ్యాలను పెంపొందించేందుకు వేసవిలోనూ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. విద్యారంగాన్ని మరింత మెరుగుపరచాలని, దీనికి టెక్నాలజీపై పట్టు సాధించాలన్నారు. టెక్నాలజీ ద్వారా వ్యక్తిగత సామర్థ్యాన్ని కుడా అభివృద్ధి చేసుకోవాలన్నారు. విద్యార్థుల్లో చదవడం, వ్రాయడం, వంటి ప్రాథమిక నైపుణ్యాలను పెంచడానికి ప్రాధ్యానత ఇవ్వాలన్నారు. విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మదన్‌మోహన్, జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మి, ఉప్పల్ తహసీల్దార్ వాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'ఆపరేషన్ సిందూర్' విజయంపై తిరంగా ర్యాలీ



చిలుకానగర్‌లో తిరంగా ర్యాలీలో వివిధ పార్టీల నేతలు

ఉప్పల్: 'ఆపరేషన్ సిందూర్' విజయవంతంతో ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్‌లో శుక్రవారం బీజేపీ నేత బాలచందర్ ఆధ్వర్యంలో త్రిరంగా ర్యాలీ చేపట్టారు. యువత జాతీయ పతాకాన్ని చేతబూని 'వందేమాతరం', 'భారత్‌మాతాకీ జై', అంటూ.. నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి పాకిస్తాన్ నడ్డి విరిచిందన్నారు. మోదీ సమర్థ నాయకత్వాన్ని గౌరవిస్తూ.. చిలుకానగర్‌లోని ర్యాలీలో అన్ని పార్టీల నాయకులు, యువత పాల్గొన్నారు. జల్లి మోహన్, రమేష్, యాదగిరి, మధుసూదన్‌రెడ్డి, సంపత్, ప్రసాద్ పాల్గొన్నారు.

రూ.10 లక్షలతో అభివృద్ధి పనులు



పైపులైన్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: సర్దార్ పటేల్‌నగర్‌లో ముంపు సమస్య పరిష్కారమవుతుందని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. ఎస్పీనగర్‌లో ముంపు నివారణకు సుమారు రూ10.లక్షలతో చేపట్టిన పైపులైన్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చిన్నపాటి వర్షానికి కూడా కాలనీవాసులు ఇబ్బందికి గురయ్యేవారని, ఈ పైపులైన్ ఏర్పాటుతో సమస్య పరిష్కారం అవుతుందన్నారు. పలు అభివృద్ధి పనులకు నిధులు కాలనీలో ఖర్చుచేశామని, ప్రజల సహకారంతో పనులు పూర్తిచేస్తామన్నారు. ఏఈ నవీన్, వీఐ రమేష్, కాలనీవాసులు రాములు, శ్రీకాంత్, సాయిపటేల్, సూర్యప్రకాష్, శ్రీధర్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

గోనె సంచులకు రైతుల అగచాట్లు !

మేడ్చల్: మేడ్చల్ మండలం, డబ్బిల్‌పూర్ సొసైటీ పరిధిలోని కోనాయిపల్లిలో శుక్రవారం రాత్రి గోనే సంచులు రాగా.. రైతులు ఎగబడి తీసుకున్నారు. రాత్రి 8 గంటల తర్వాత సంచులు లారీలో రావడంతో రైతులు వేచిచూసి పోటీపడి సంచులు తీసుకెళ్లారు. రైతులకు అవసరం ఉన్న సమయంలో సంచులు సరఫరా చేయకుండా రాత్రి వేళల్లో తెప్పించడంతో అధికారుల తీరుపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేందుకు రైతులు ధాన్యం విక్రయించడానికి ఇబ్బంది పడుతున్నారని శ్రీ రంగవరం మాజీ సర్పంచ్ పోచయ్య విమర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద గోనె సంచుల కొరత తీవ్రంగా వేధిస్తోందని, అధికారులు సంచులను సరఫరా చేయడంలో జాప్యం చేస్తున్నారన్నారు.

అనుమానాస్పద స్థితిలో కార్మికుడి మృతి

కుషాయిగూడ: అనుమానాస్పదస్థితిలో ఓ కార్మికుడు మృతి చెందిన ఘటన శుక్రవారం చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వైఎస్.రామారావు(55) అనే వ్యక్తి చర్లపల్లి పారిశ్రామిక వాడలో కార్మికుడిగా పనిచేస్తూ చిన్న చర్లపల్లిలో నివాసం ఉంటున్నాడు. చర్లపల్లికి చెందిన రాములు అనే కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్నాడు. ఈనెల 11 నుంచి పనికి వెళ్లలేదు. ఈ క్రమంలో రామారావు గది నుంచి దుర్వాసన రావడంతో యజమాని రాజు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. వారు ఘటనా స్థలానికి చేరుకుని గడియ పగులగొట్టి చూడగా రామారావు విగతజీవిగా పడి ఉన్నాడు. అతడు మూడ్రోజుల క్రితమే చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతుడు అతిగా మద్యం తాగడం, అనారోగ్యం కారణంగా మృతిచెంది ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఇంటి యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరోచోట ఉరేసుకుని పాల వ్యాపారి ..

ఉప్పల్: అనుమానాస్పద స్థితిలో ఓ పాల వ్యాపారి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ హరిజనబస్తీ ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన దేవేందర్ (40) వృత్తి పాల వ్యాపారం. కాగా ఈనెల 15న రాత్రి భోజనం చేసి ఉప్పల్ నల్ల చెరువు కట్ట వద్ద సాయి బాబా దేవాలయం వెనక ఉన్న గేదెల దొడ్డికి పాలు తెచ్చేందుకు వెళ్తున్నానని చెప్పి వెళ్లాడు. రాత్రైనా రాకపోవడంతో కుటుంబసభ్యులు పలుమార్లు ఫోన్‌చేయగా.. ఎత్తకపోవడంతో వెళ్లి చూశారు. అప్పటికే షెడ్డులో ఉరేసుకుని కనిపించాడు. ఆసుపత్రికి తీసుకెళ్లగా.. పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ వినయ్‌కుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు వీరారెడ్డికాలనీ, ఇందిరానగర్, జ్యోతినగర్, అన్నపూర్ణ కాలనీ, కమలానగర్, కాకతీయకళానగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు బాలాజీహిల్స్, పద్మావతికాలనీ, ఈదయ్యనగర్, పద్మావతికాలనీ, సూర్యహిల్స్, మెక్‌డల్ కాలనీ, న్యూ హేమానగర్, ఆదర్శనగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

సరస్వతినగర్ ఫీడర్ పరిధిలో..

ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు శ్రీనగర్, సరస్వతినగర్, విజయపురికాలనీ, శ్రీలక్ష్మీనగర్, ఉదయనగర్, అశోక్‌నగర్, ప్రశాంత్‌నగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ వేణుగోపాల్ వెల్లడించారు. సాయంత్రం 3 గంటల నుంచి 5గంటల వరకు వివేకానందనగర్, లెక్చరర్స్ కాలనీ, ఎన్ఐఎన్ కాలనీ, ఐఐసిటీ కాలనీ, సుభాష్‌నగర్, శుభోదయకాలనీ, మారుతీనగర్, టెలిఫోన్ కాలనీ, రెడ్డీస్ కాలనీ, ద్వారకానగర్ ఫేస్1,2 ఆంజనేయనగర్, బాలాజీ హిల్స్, సూర్యహిల్స్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

కాప్రా: విద్యుత్ మరమ్మతులు, విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా సైనిక్‌పురి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు కాలనీలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని విద్యుత్ ఏఈ సత్యనారాయణ తెలిపారు. 11కేవీ హైటెన్షన్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు నేతాజీనగర్, ప్రథమపురి కాలనీ, కట్టమైసమ్మ, హైటెన్షన్ రోడ్డులో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. శాలివాహన ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు శాలివాహన కాలనీ, పద్మారావునగర్, హైటెక్ కాలనీ, ఎల్లారెడ్డిగూడలో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. రామాలయం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జేజేనగర్, పోలీస్‌స్టేషన్ రోడ్డు, డిఫెన్స్ కాలనీ, చిల్డ్రన్స్‌పార్క్ ప్రాంతంలో నిలిచిపోనుంది. మాణిక్‌సాయి ఫీడర్ పరిధిలో సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ఓయూటీకాలనీ, భాస్కర్‌రావునగర్, లేక్‌వ్యూ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిచిపోనున్నట్లు ఏఈ ప్రకటించారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

మేడిపల్లి: 11కేవీ ఆర్టీసీ కాలనీ ఫీడర్ పరిధిలో సమ్మర్ యాక్షన్‌ప్లాన్ పనుల మరమ్మతుల కారణంగా 33/11కేవీ చెంగిచెర్ల సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9.00 గంటల నుంచి 11.00 గంటల వరకు శివశక్తినగర్, సాయిరెసిడెన్సీ, వెంకటాద్రినగర్, ఆదర్శ్ నగర్, రంగయ్యనగర్, ఆర్టీసీకాలనీ ఫీడర్ పరిధిలోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

◆ 11కేవీ పెద్దమ్మగుడి ఫీడర్ పరిధిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 33/11కేవీ చెంగిచెర్ల సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 3.00 నుంచి 5.00 గంటల వరకు జై శ్రీరామ్‌కాలనీ, కనకదుర్గనగర్, అణుశక్తినగర్, సిరిపురంకాలనీ, గాంధీనగర్, పెద్దమ్మగుడి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

◆ 11కేవీ చెన్నారెడ్డి తోట ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా 33/11 కేవీ పీర్జాదిగూడ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 4.00 వరకు రాఘవేంద్రనగర్, మల్లికార్జుననగర్ అరోరా పీజీ కళాశాల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ వినియోగదారులు సహకరించా లని ఏఈ హరినాథ్ సగ్గు ఓ ప్రకటనలో తెలిపారు.

మల్లాపూర్: 33/11కేవీ మల్లాపూర్ బెల్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ నోమా ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 11 గంటల నుంచి 11.30 వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు విద్యుత్ఏఈ నాగరాజు తెలిపారు. గోకుల్‌నగర్, బాబానగర్, శక్తిసాయినగర్, దత్తాత్రేయనగర్, చాణ్యకపురి, సూర్యనగర్, గుల్మోర్‌గార్డెన్స్ ఏరియాలో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

రామంతాపూర్ : విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని చర్చి కాలనీ ఫీడర్ మరమ్మతుల కారణంగా ప్రగతినగర్, నెహ్రూనగర్, ఇందిరానగర్, ఆనంద్‌నగర్‌లో శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు రామ్‌రెడ్డినగర్, వాసవినగర్, కామాక్షిపురం, పోచమ్మ టెంపుల్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ లావణ్య కోరారు.

మల్కాజిగిరి : ఏఎస్‌రావునగర్ సబ్‌స్టేషన్ 11 కేవీ షఫీనగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శ్రామిక్‌నగర్, నెహ్రూనగర్, గణేష్‌నగర్, భరత్‌నగర్, షఫీనగర్, సుధానగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సుమన్ క్రిస్టినా తెలిపారు.

◆ గౌతంనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ హనుమాన్‌పేట్, మల్లికార్జుననగర్ ఫీడర్ల పరిధిలో మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హనుమాన్‌పేట్ ,గౌతంనగర్, మల్లికార్జుననగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ కళ్యాణ్ తెలిపారు.

అల్వాల్: వాజ్‌పేయినగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని గీతానగర్, కాకతీయనగర్, సమతానగర్‌లో సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్‌శాఖ అధికారులు ప్రకటించారు.

◆ యాప్రాల్ సబ్‌స్టేషన్ పరిధిలో హనుమాన్‌టెంపుల్ ఫీడర్ 11 కేవీ లీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

◆ వంపుగూడ పరిధిలోని జనప్రియ టౌన్‌షిప్ సబ్‌స్టేషన్ పరిధిలో ఎల్లారెడ్డిగూడ, మాణికేశ్వరినగర్, ప్రవీణ్ ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాల్లో సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

◆ యాప్రాల్ సబ్‌స్టేషన్ పరిధిలో స్వర్ణాంధ్ర హౌసింగ్ ఫేజ్ వన్, ప్రకృతి విహార్, పటేల్స్ గ్రీన్ ఫ్రంట్, మలబార్ విల్లాస్ తదితర ప్రాంతాల్లో సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.